మంత్రుల వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్ :సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి పలువురు మంత్రులతో కలిసి సమగ్ర ఇంటింటి సర్వేపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. నవంబర్ 5 నుంచి ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు చేయాలని ఆదేశించారు. సర్వే షెడ్యూల్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించాలన్నారు. వెనకబడిన వర్గాలకు తగిన ఆర్థిక సహకా రం, ఉపాధి కల్పించడానికి ఈ సర్వే ఎంతో ముఖ్యమన్నారు. ఈ కుటుంబ సర్వే లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు తీసుకొస్తుందన్నారు. సర్వేకు కోసం ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, కో ఆర్డినేటర్లను గుర్తించి శిక్షణ ఇవ్వాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులను ఎంపిక చేయాలని, సీఆర్టీలను, గెస్ట్ టీచర్ల సేవలను వినియోగించుకోవాలన్నారు. సీఎస్ శాంతకుమారి మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జడ్పీ సీఈవో పురుషోత్తం, నర్మద, సుబ్బారావు, నరసింహస్వామి, హరిప్రసాద్, విజయ నిర్మల, వెంకన్న పాల్గొన్నారు.

బాలుడికి కుక్క కాటు..

ఎంజీఎం దవాఖానకు వెళ్లాలని వైద్యుల సూచన

తొర్రూరు, అక్టోబర్ 29 : తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన నూకల సాయి సుమిత్ (7)ను మంగళవారం వీధి కుక్క దాడి కరిచింది. దీంతో తల్లిదండ్రులు తొర్రూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు ఓ ఇంజెక్షన్ ఇచ్చి, ఇక్కడ సరైన మందులు లేవని, మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో బాలుడిని ఎంజీఎంకు తరలించారు. కుక్కల దాడి ఘటనలు తరచూ జరుగుతున్నాయని, ప్రభుత్వం మందులు అందుబాటులో ఉంచకపోవడంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మతిస్థిమితం లేక పిల్లలతో బయటకు వెళ్లిన మహిళ

చిన్న పిల్లలతో స్వప్న (ఫైల్)

నర్సింహులపేట : మండలంలోని పడమటి గూడెం గ్రామానికి చెందిన మహిళ తన ఇద్దరు చిన్నపిల్లలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు మంగళవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నది. గ్రామానికి చెందిన హెచ్ యాకయ్య స్వప్న కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో ఉంటున్నారు. పది రోజుల క్రితం మతిస్థిమితం లేక ఇద్దరు చిన్న పిల్లలను వెంటపెట్టుకుని వెళ్లిందని, ఎవరికైనా కనిపిస్తే 9618945405, 9177228133 నంబర్లకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు. ఈ విషయంపై ఎస్సై సురేశ్‌ను వివరణ కోరగా పోలీసు స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

తొర్రూరు : మండలంలోని చెర్లపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహేశ్ ఆప్టికల్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం తనూజ మాట్లాడుతూ.. పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కంటి ఇబ్బందిపడుతున్న 10 మంది విద్యార్థులకు ఉచితంగా అద్దాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య సహాయకులు పులుగుజ్జ మహేశ్, రామచంద్రు, పూర్ణచందర్, రాజు, అశోక్ పాల్గొన్నారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నెల్లికుదురు, అక్టోబర్ 29 : పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ నందీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నాయకులతో కలిసి ఆయన మంగళవారం తహసీల్దార్ కే రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి తగిన బడ్జెట్‌ను కేటాయించకుండా మాటలతో కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింకపోవడంతో విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మన్విత్, సురేందర్, నవీన్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: ఏటిగడ్డతండా రైతు వేదికలో..

దంతాలపల్లి రైతు వేదికలో..

నెల్లికుదురు రైతు వేదికలో..

ఏఈవోలపై సస్పెన్షన్‌ను ఎత్తేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 29 : డిజిటల్ క్రాప్ సర్వే చేయలేదనే సాకుతో వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈవో) సస్పెండ్ చేశారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మండల ఏఈవో జాక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏటిగడ్డ తండాలోని రైతు వేదికలో రైతు నేస్తం ప్రోగ్రాంలో నల్లబ్యాడ్జీలతో నేలపై కూర్చొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ ఉన్నతాధికారులు రాష్ట్ర ఏఈవోల సంఘంతో చర్చలు జరపడానికి మాట ఇచ్చి, సస్పెన్షన్లను ఎత్తి వేయడం లేదన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా సస్పెండ్ చేసిన 160 మంది ఏఈవోలను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈవోలు సాయిప్రకాశ్, రంజిత్, పున్న మి, సరిత, షిహీనా, లావణ్య పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు, అక్టోబర్ 29 : ఏఈవోల సస్పెన్షన్లను తక్షణమే ఎత్తివేయాలని నెల్లికుదురు మండల ఏఈవోలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో మంగళవారం ఏఈవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సస్పెండ్ చేసిన ఏఈవోలను విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సస్పెండ్ చేసిన ఏఈవోలను విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ప్రవీణ్, రవి, మణికంట, కల్యాణి, చందన పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : ఏఈవోలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఈవోలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తక్షణమే ఏఈవోలపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తేసి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు దీక్షిత్‌కుమార్, శిరిష, ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

కఠిన నియమాలు పాటించాల్సిందే..

- **వెంకట్‌రెడ్డి జీవితం మనందరికీ ఆదర్శం**
- **100ఏండ్ల పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్**

కురవి(సీరోలు), అక్టోబర్ 29 : సీరోలు మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థలకు ఏకగ్రీవంగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ వెడవెల్లి వెంకట్‌రెడ్డి శతాబ్ది (100 సంవత్సరాలు) పుట్టిన రోజు వేడుకలు సీరోలు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై సన్మానించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రోజుల్లో వందేళ్లు ఆరోగ్యంగా బతకాలంటే చాలా కష్టమన్నారు. రాజకీయ కురువృద్ధుడు వెంకట్‌రెడ్డి జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో వెడవెల్లి కుమారులు విష్ణువర్ధన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, కుమార్తె రాజశ్రీ, మాజీ జడ్పీటీసీలు బండి వెంకట్‌రెడ్డి, అంబటి వీరభద్రంగౌడ్,వేణుగోపాల్‌రెడ్డి, శ్యామల రంగమ్మ, మోహన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, కాశీపతి, రంగారెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగొద్దు

కురవి : వచ్చే నెల 15న కురవి మండలం కందికొండ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు, నాయకులను డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్ ఆదేశించారు. మంగళవారం కందికొండ దిగువన ఉన్న మండపం వద్ద గుట్టను పరిశీలించి మాట్లాడారు. కందికొండ దర్శనానికి వచ్చే భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకూడదన్నారు. అన్ని శాఖలు ప్రభుత్వ ఆదేశాలను అమల్లో పెట్టాలన్నారు. జాతరకు 18 రోజుల సమయం మాత్రమే ఉన్నదని, పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మరోసారి జాతర పనులపై సమీక్ష నిర్వహిస్తామని, అప్పటి వరకు పనులన్నీ పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బండి వెంకట్‌రెడ్డి, అంబటి వీరభద్రం, ఓడీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మలిశెట్టి వేణు, కొర్ని రవీందర్‌రెడ్డి, రజనీకాంత్, జానీ, ఇస్లావత్ సుధాకర్, అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మరిపెడ, అక్టోబర్ 29 : మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారం అందించనున్నట్లు ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న మోడల్ మార్కెట్, వాటర్‌ట్యాంకు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీని తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, టౌన్ అధ్యక్షుడు తాజొద్దీన్, నాయకులు రవి, వెంకన్న, అప్జల్, దస్రు ఉన్నారు.

వెడవెల్లి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

బయ్యారం, అక్టోబర్ 29 : కాంగ్రెస్ సర్కారు రైతులను మోసం చేస్తున్నదని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా బయ్యారం మండల కార్యదర్శి బిల్లాకంటి సూర్యం అన్నారు. ఏఐకేఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, అనంతరం ఆర్ ఐ నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ.. రైతులకు రుణమాఫీ చేస్తామని, పంట ఉత్పత్తులకు క్వింటాలుకు 500 బోనస్, ఎకరాకు రూ.15వేల రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే అన్ని మరిచిపోయిందన్నారు. రుణ మాఫీకి అనేక కొర్రీలు పెడుతున్నదని, సన్న ధాన్యానికి బోనస్ అంటూ రైతులను మోసం చేయడానికి సిద్ధపడుతున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకు ఉమ్మగాని సత్యం, గుర్రం పూర్ణ, జక్కుల యాకయ్య పాల్గొన్నారు.

వినతి పత్రం అందిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, CHANDRAMATHI DEVI IDULAPURAM (Old Name), W/o BOLLOJU VENKATESHWARLU My name changed as PAVANI CHANDRAMATHI DEVI BOLLOJU (New Name) W/o BOLLOJU VENKATESHWARLU and R/o H.No. 6-8-76, Brahmanawada, Hanamkonda, Hanumakonda Dist., TG., India, and solemnly declare.

CHANGE OF NAME

★I, MAJAHAR SULTHANA W/o SHAIK RASHEED NAWAZ H.No: 11-23-113, Tilak Road, L.B. Nagar, Warangal, Warangal Dist Pin-506002. TG, Here by declare that. I have changed my name MAZHAR SULTHANA and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కష్టపడి చదివిన వారికి ఉజ్వల భవిష్యత్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 29 : కష్టపడి చదివిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఎస్సీలో కొలువులు సాధించిన ఉపాధ్యాయుల సన్మాన కార్యాక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ పాఠశాలలకు ఎలాంటి సమస్యలు రావొద్దనే ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. వెంటనే డీఎస్సీని ప్రకటించి, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందన్నారు. భవిష్యత్‌లో కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తామన్నారు. సంక్షేమ హాస్టళ్లలో రుచికరమైన భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు, నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ

మండలంలోని బేతోలు గ్రామ శివారులో ఉన్న కంబాలచెరువులో మంగళవారం ఎమ్మెల్యే మురళీనాయక్ చేప పిల్లలు వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని, అందులో భాగంగా గౌడ కులస్తులకు సైతం సేఫ్టీ కిట్లను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మత్స్య సహకార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

చెరువులో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

ఒక్క రోజులోనే సెల్‌ఫోన్ అప్పగింత

గార్ల, అక్టోబర్ 29: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఒక్కరోజులోనే గార్ల పోలీసులు కనిపెట్టి బాధితుడికి అప్పగించారు. ఎస్సై జీనత్‌కుమార్ కథనం ప్రకారం.. గార్ల పట్టణానికి చెందిన గాడెపల్లి రాజేశ్ సోమవారం గాంధీపార్కు సమీపంలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి, మంగళవారం సెల్‌ఫోన్‌ను కనిపెట్టి బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ కొన్న వెంటనే సీఈఐఆర్ నంబర్ రాసుకోవాలని సూచించారు.

రాజేశ్‌కు ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై జీనత్‌కుమార్

గెలుపోటములు సహజం

మహబూబాబాద్ రూరల్ : ఆటల్లో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన టీమ్‌లకు బహుమతులు ప్రదానం చేశారు. పోలీస్‌శాఖలో నైపుణ్యం గల క్రీడాకారులు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా నర్సయ్య

గూడూరు, అక్టోబర్ 29 : ఏఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా మండలానికి చెందిన పానుగంటి నర్సయ్యను ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. ఈ నెల 28, 29 తేదీల్లో కరీంనగర్‌లో జరిగిన ఏఐసీటీయూ తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో నర్సయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు.

భూగర్భ జలాలను పెంచాలి

కొత్తగూడ, అక్టోబర్ 29 : వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలు పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా భూగర్భ జలశాఖ అధికారి వేముల సురేశ్ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూగర్భ జలాలపై విద్యార్థులు, రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడుగుంతలు నిర్మించి భూగర్భ జలాలు పెంచాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎంలు రజిత, సాంబయ్య, సుధాకర్, కృష్ణమోహన్, సుబ్బారావు, వనిత, అధికారులు పాల్గొన్నారు.

విలువిద్య పోటీలకు విద్యార్థులు

దంతాలపల్లి : ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో దంతాలపల్లి అక్షర స్కూల్‌కు చెందిన విద్యార్థులు కీర్తన, ప్రజ్వల్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. మంగళవారం వారిని కరస్పాండెంట్ యాకయ్య, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీధర్ అభినందించారు. కార్యక్రమంలో ఆర్చరీ కోచ్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు అనిల్, అరుణ పాల్గొన్నారు.

సంప్రదాయ వైద్యానికి ఆదరణ..

తొర్రూరు, అక్టోబర్ 29 : సంప్రదాయ వైద్యానికి ఆదరణ లభిస్తుందని ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ పి కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆయుర్వేద దవాఖానలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహించారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమేశ్ , జ్వలిత, మీరాజ్, ప్రియాంక, ఫార్మాసిస్టులు రమేశ్, మహేశ్ పాల్గొన్నారు.

ధన్వంతరి వార్షికోత్సవం

మహబూబాబాద్ రూరల్ : పట్టణంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి 9వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి మురళీధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆయుర్వేదాన్ని పాటించే కుటుంబం ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు విజయకుమార్, శివ, కిరణ్ పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డిని కలిసిన వైద వెంకన్న

మహబూబాబాద్ రూరల్ : సీఎం ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని మంగళవారం హరితమిత్ర అవార్డుగ్రహీత, ప్రజా హృదయ స్వచ్ఛంద సంస్థ వ్యవ స్థాపకుడైద వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. 16 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా అనేక ప్రాంతాల్లో ఇప్పటి వరకు 18 లక్షల మొక్కలను నాటి, వాటిని సంరక్షిస్తున్నట్లు తెలిపారు. రానున్న తరాల కోసం నిరంతరం కష్టపడుతున్నానని, ప్రభుత్వం తగిన సాయం చేసేలా చూడాలని కోరారు. దైద వెంకన్న సేవలకు ఆయనను ఘనంగా సన్మానించారు.

వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంకట్

తొర్రూరు, అక్టోబర్ 29 : మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన పశు వైద్యాధికారి డాక్టర్ సట్ల వెంకట్ వెటర్నరీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పశు వైద్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, వరంగల్ జిల్లా పశువైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, పశు వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గతంలో మహబూబాబాద్ జిల్లా డీఆర్డీఏ ఏపీడీగా పనిచేసి, తదనంతరం మాతృ సంస్థ పశుసంవర్ధక శాఖకు వెళ్లారు. ప్రస్తుతం మెదక్ జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

తొర్రూరు : మండలం కొమ్మనపల్లి(తండ) గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూక్యా కిషన్‌నాయక్ గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ కిషన్‌నాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నేతలతో కలిసి కుటుంబాన్ని పరామర్శించారసు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేశ్, బాసు, లేగల వెంకట్‌రెడ్డి, మోహన్, మంగ్యా, యాకయ్య పాల్గొన్నారు.

మందు డబ్బా తో పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన

చిన్నగూడూరు : ఉగ్గంపల్లి గ్రామంలో దసరా పండుగ రోజు ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ జరిగి, ఒకరిపై మరొకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. కాగా, ఒక వర్గానికి చెందిన వారు తమకు న్యాయం జరగడం లేదని మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు బీసు రమేశ్, వెంకన్న మాట్లాడుతూ.. తమపై కత్తులు, గోడ్డళ్లతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. ఈ ఘటనలో తమ కుటుంబానికి చెందిన ఐదుగురిని మాత్రమే బైండోవర్ చేసి జైలుకు తరలించారని, తమను గాయపరిచిన వ్యక్తులపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.దీంతో మనస్తాపం చెంది ఆందోళన చేపట్టామన్నారు. మరిపెడ ఎస్సైలు ఝాన్సీ, సతీశ్ బాధితులతో మాట్లాడి నిరసన విరమింపజేశారు.

నర్సింహులపేటలో ఏవోను నిలదీస్తున్న రైతులు

అనర్హులకు పరిహారమా?

- **పంట నష్ట పరిహారం చెల్లింపుపై ఏవోను నిలదీసిన రైతులు**

నర్సింహులపేట, అక్టోబర్ 29 : భారీ వర్షాలతో నష్టపోయిన పంటకు ఎకరానికి రూ. 10 వేల చొప్పున అందించే పరిహారం విషయంలో అర్హులైన వారికి అన్యాయం చేశారని రైతులు గొడవకు దిగారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కొమ్ములవంచ గ్రామానికి చెందిన డైరెక్టర్ డొనికెన లక్ష్మయ్య, తోట సురేశ్‌తో పాటు మాజీ ఉప సర్పంచ్ రాంపల్లి లక్ష్మీనారాయణతోపాటు రైతులు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏవో వినయ్‌కుమార్‌ను నిలదీశారు. బీడు భూములు, పంట నష్టం జరగని వారి పేర్లు లిస్టులో వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది నాయకులు చెప్పిన వారికే ఏవో పరిహారం అందించారని వాగ్వాదానికి దిగారు. ఈ విషయంపై ఏడీఏ విజయచందర్ మాట్లాడుతూ నష్ట పరిహారంలో అవకతవలు జరిగితే విచారణ చేసి చర్యలు తీసుకుంటామని, అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 29 : పట్టణ శివారులోని అనంతారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో హారిక , బీ సతీశ్ 3000 మీటర్ల పోటీలో ప్రథమ స్థానంలో గెలిచారని, రామ్‌దీక్షిత్ బాస్కెట్ బాల్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రగతి చక్ర అవార్డుల అందజేత

మహబూబాబాద్ రూరల్ : ఆర్టీసీ కండక్